# మకర రాశి - 2013 సంవత్సరములో మాస ఫలితాలు

## డిసెంబరు 22- జనవరి 20 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.

**2013 : జనవరి : –** పెద్ద స్థాయిని గలిగిన వ్యక్తులు కూడా చిన్నచిన్న పనులను చేసికోవలసి వస్తుంది. పెట్టుబడి ఖర్చు, అభివృద్ధికి, భవిష్యత్ ప్రణాళికలకు, ఉపయోగము అవుతుంది. చూసే వారికి సన్నిహితులకు, కుటంబ సభ్యులకు, మీ శ్రమ మాత్రమే కనిపిస్తుంది. మీరు చెబితేనే గాని, అభివృద్ధి విషయములు, మీ కార్యాలయంలోని వారికినీ తెలియవు. కొంతమంది విదేశీ ద్రవ్యమును, విశేషముగా ఆర్జించగలరు. పేరుప్రఖ్యాతులు, అధిక మగును. దుష్ప్రచారములు శత్రు పీడల మూలముగా కొంత మానసిక ఆందోళనకు అవకాశమున్నది. అష్టమూలికా తైలముతో, నిత్యం దీపారాధనమును చేయుట చాలా మంచిది. మీ విజయమే. శత్రువుల ఓటమికి కారణము అవుతుంది. మీ సేవలను, పరిజ్ఞానములను ఉపయోగించుకొను అవకాశములు సంభవము. ఒప్పందములు, సంతకములు, కొన్ని సౌకర్యములు సంప్రాప్త మగును. ఇంటిలోని వారి సహకారము లేకపోయినా వృత్తి, ఉద్యోగ వ్యాపారములో నైపుణ్యత అధిక మవుతుంది. వివాహాది శుభకార్యములు నిశ్చయము కాగలవు. అష్టముఖి రుద్రాక్ష ధరించండి.

**2013 : ఫిబ్రవరి : –** అడ్వాన్స్‌గా ఇచ్చిన ధనము,చేతికి వచ్చుట కష్టము అవుతుంది. డాక్టర్స్, లాయర్స్, ఛార్టెడ్ అకౌంటెంట్స్ కంప్యూటర్ ఇంజనీర్స్ వీరికి, మంచి అవకాశములు ప్రఖ్యాతి, ధనప్రాప్తి మున్నగునవి లభిస్తాయి. స్త్రీలకు ఈ మాసము యోగప్రదమైనది. ఆర్థిక స్వాతంత్ర్యము, మాట చెలామణియగుట, సంతానము వలన సంఘములో కీర్తి వంటివి ప్రాప్తిస్తాయి. ఐతే వ్యక్తి గతముగా కొంత అసంతృప్తి కలుగువచ్చును. అవివాహితులైన స్త్రీలకు వివాహయోగ్యత వివాహ నిశ్చయములుండగలవు. సంతానము లేని వారికి సంతాన ప్రాప్తికి కొద్ది అవకాశములున్నాయి. రాజకీయ అధికారము, విదేశీ విద్యా సంబంధిత అవకాశములు వచ్చును. వాహన ప్రాప్తి యుండవచ్చును. నాగ సింధూరమును ధరించుట, ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీ అమ్మ వారికి అర్చనను చేయుట వలన ఈ రాశి స్త్రీ,పురుషులకు చాలా మేలు జరుగుతుంది.

**2013 : మార్చి : –** సహోదర–సహోదరీ వర్గీయులు, కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు. కొంత ఎడబాటును భేదాభిప్రాయములను,ఆకస్మిక సంఘటనలను గ్రహ గతి సూచించుచున్నది. భాగస్వాముల యందు గల నిజాయితీ పరులు, ధన బలము గలవారు తొలగిపోయే అవకాశము ఉన్నది. పెట్టుబడికి ధనములేని నిజాయితీ పరులు, అంతగా మేధావులుగాని వారు. అనుచరులుగా, భాగస్వాములుగా మిగిలే అవకాశము అధికముగా కనిపిస్తున్నది. గ్రహ మరియు గ్రహణ దోష పరిహారములను చేయించుట చాలా ఉత్తమము. అష్టమూలికా తైలముతో దీపారాధనము, నాగసింధూర ధారణములు చాలా మంచిది. రాజకీయముగా అనుకూల సమయము మీకు అండదండగా ఉన్న వారు సహాయ పడతారు. సంతానము స్థిరపడక పోవుట, మనఃక్లేశమునకు కారణమైనా. ఉద్యోగములో ప్రమోషన్స్‌కు, ట్రాన్స్‌ఫర్స్‌కు అనుకూల కాలము. వివాహాది శుభకార్యముల విషయములో తీవ్ర ఒత్తిడికి లోనైననూ తదుపరి సానుకూలముగా మారుట సంభవము. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి, నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి.

**2013 : ఏప్రిల్ : –** విదేశీయాన ప్రయత్నములు, కంప్యూటర్ విద్య మరియు తత్సంబంధమైన వాటికి సఫల సూచనలు గోచరిస్తున్నాయి. విదేశములో నున్న మిత్రుల నుండి కానుకలు, ధనము, లభించు అవకాశము కనిపిస్తున్నది. ఒక శుభవార్తను విన వచ్చును. గ్రహగతి కుటుంబ సభ్యులతో దేవాలయ సందర్శన యోగ్యతను సూచిస్తున్నది. గృహాలంకరణలకు ధనమును ఖర్చు చేస్తారు. వాణిజ్య ప్రకటనలకు ఇంటర్వ్యూలకు ప్రచురణలకు అనుకూల సమయము. నూతన వ్యాపార యత్నములను కొద్ది కాలము పాటు వాయిదాను వేయుట మంచిది. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయములో జాగ్రత్త వహించండి. దూర ప్రయాణములను కొంత కాలము వాయిదాను వేయుట మేలే కాగలదు. నిత్యమూ, అష్టమూలికా తైలముతో దీపారాధనమును చేయుట మంచిది. వాహన సారథ్యము,లావాదేవీలు, మధ్యవర్తిత్వము, వివాదములు మొదలగు వాటి యందు జాగ్రత్తలను పాటించండి. కార్యాలయములో నూతన వ్యక్తుల పరిచయము జరుగుతుంది. ఒక వార్త కలవరపెడుతుంది. సంతాన విద్యా విషయములో కొంత అనిశ్చిత పరిస్థితి. నిత్యమూ సరస్వతీ తిలకమును ధరించండి. ఆర్థిక విషయములు ప్రోత్సాహకరముగా ఉంటాయి. ఇతర సమస్యలకు పరిష్కారమార్గం లభిస్తుంది.

**2013 : మే : –** వాతావరణ మార్పిడి, స్థల మార్పిడి జరిగే అవకాశములు ఉన్నవి. క్రొత్త మిత్రులతో పరిచయములు అధికముగా ఉంటాయి. కొంత మంది ప్రోత్సాహము ఎంతో చైతన్యమును కలిగిస్తుంది. అతిథి మర్యాదలకు గృహ అవసరములకు విలాస వస్తువులను కొనుటకు అధిక ధనమును ఖర్చు చేస్తారు. నీరు, విద్యుత్ సదుపాయములు, గృహాలంకరణలకు ధనమును వెచ్చిస్తారు. దూరపు బంధువుల రాక విందులు, సమావేశములు, మిత్రులతో సంప్రదింపులు, ఆనందము నిస్తాయి. నిర్మాణాత్మక పనులకు కొంత ఉత్సాహము మిత్రుల ద్వారా లభిస్తుంది. సహోద్యోగులు, అధికారుల వలన అనుకోని గుర్తింపు లభిస్తుంది. కుటుంబము నందు

www.mulugu.com

ఇతరుల అతి జోక్యము ఇబ్బందిని కలిగిస్తుంది. ఆఫీస్‌లో కొన్ని అలంకరణలకు విలాస వస్తువులకు ధనమును ఖర్చు చేస్తారు. చేపట్టిన పనులు త్వరలో పూర్తి అయ్యే సూచనలు ఉన్నాయి. ఆర్థిక పరిస్థితి, ప్రోత్సాహముగా ఉంటుంది. సోదర, సోదరీమణులు మిత్రులతో చేయు వ్యవహారములు ఉత్సాహకరముగాను మరియు లాభకరముగానూ ఉంటాయి.

**2013 : జూన్: –** ధైర్యముతో చేయవలసిన పనిని సఫలము చేయగలుగుతారు. వృత్తి విషయములో కొంత ఓర్పును పాటించుట అవసరము. వచ్చిన ఒక సదవకాశమును సద్వినియోగ పరచుకోగలిగితే మేలు జరుగుతుంది. విధుల నిర్వహణలో గానీ, వ్యాపారములలో గానీ, మార్పులు జరుగవచ్చును. ప్రమోషన్ లభిస్తుంది. రాజకీయములు, సంఘములు, యూనియన్‌లు మొదలగు కార్యములకు అనుకూల మాసము. బంధువులతో ప్రేమానురాగములు పెంపొందించే అవకాశము ఉన్నది. మీ నిపుణతకు సమర్థతలకు అవకాశము లభిస్తుంది. వృత్తి వ్యాపారములలో మీ తెలివితేటలు బాగా ఉపకరిస్తాయి. కుటుంబ సభ్యులతో విహార యాత్ర దేవాలయ సందర్శన భాగ్యమునకు ఆస్కారము ఉన్నది. ఆర్థిక విషయముల యందు అమ్మకములు కొనుగోలుల యందు నిదానించండి. మిత్రుల ఒత్తిడి వలన కొంత బాధ కలుగుతుంది. మధ్యవర్తిత్వములను చేయవలసి రావచ్చు. నేర్పు చూపించండి వాహనముల మీద ప్రయాణములను చేయునప్పుడు ఎక్కువ జాగరూకత అవసరము. సర్వ రక్షా చూర్ణంతో స్నానం చేయుట వలన, మేథో దక్షిణామూర్తి రూపు మెడలో ధరించడం వలన సత్‌ఫలితాలను పొందుతారు.

**2013 : జూలై: –** షేర్‌లు, చిట్‌ఫండ్‌లు. ఉమ్మడి ఖాతాలు మున్నగు వాటికి చిక్కులు రావచ్చు. ఆరోగ్య విషయములో జాగ్రత్తలను పాటించండి. గ్రహగతులు, వృత్తి ఉద్యోగములలో స్థలమార్పిడిని, ప్రమోషన్‌లను సూచిస్తున్నాయి. పనిలో నైపుణ్యము గల వ్యక్తులు సహాయ సహకారములనిస్తారు. సహోద్యోగులతో అనుబంధములు మెరుగుపడతాయి. పాత ఋణములు వసూలౌతాయి. కష్టమునకు తగిన ఫలితము వస్తుంది. సంతానము విద్యా విషయములో మిత్రుల సలహాలు ఉపయోగపడతాయి. నిత్యమూ.. అష్టమూలికా తైలముతో దీపారాధనములను చేయుట ఎంతో శుభమును కలిగిస్తుంది. లేఖలు, సమావేశములు, సదస్సుల ద్వారా దూరపు మిత్రులు కలుస్తారు. వృత్తి రీత్యా ప్రయాణములు, సమావేశములు విదేశీ గమనములు అనుకూలిస్తాయి. బంధు మిత్రులతో అనుకోని సమావేశములకు హాజరగుట.. ఆనందము నిస్తుంది. ఆర్థిక పరముగా ఈ నెల లాభిస్తుంది. కొన్ని ముఖ్యమైన పనులను వాయిదా వేయవలసి వస్తుంది. ఇల్లు స్థలములను కొనుగోలు చేయునప్పుడు జాగ్రత్త వహించండి! సోదరుల ప్రోత్సాహముతో కొన్ని ముఖ్యమైన పనులు సానుకూల పడతాయి.

**2013 : ఆగస్టు : –** అధికారులతో, సహోద్యోగులతో ఇష్టం లేకపోయినా స్నేహ భావముతో మెలుగుతారు. వ్యాపారములో, వృత్తిలో మీరు చూపించే నైపుణ్యమునకు గాను, మంచి అభివృద్ధి సాధిస్తారు. విదేశీ యానములకు ఉద్యోగ ప్రయత్నములకు మీరు చేసే కృషి సానుకూల పడుతుంది. బ్యాంక్ ఖాతాలను, లాకర్స్‌ను ప్రారంభించుటకు, అనుకూలమైన సమయము. ఆధ్యాత్మిక విషయములలో,మత సంబంధమైన విషయములో చురుకుగానే పాల్గొంటారు. మానసికోల్లాసమును కలిగి ఉంటారు. రాజకీయము, వృత్తి విద్య పన్నులు, న్యాయ వ్యవహారములకు సంబంధించిన సానుకూలపడతాయి. భూమి, వాహన, యంత్ర, గృహ సంబంధమైన కొనుగోలు ఒప్పందములు సానుకూల పడతాయి. సమయమునకు ఆహారమును తీసి కొని మీ ఆరోగ్యమును పరిరక్షించుకోండి. సంస్థలో మీరు ఆశించిన మార్పును పొందగలుగుతారు. వైద్య, విద్యకు సంబంధించిన విషయములకు, వస్తువుల కొనుగోలుకు అనుకూల సమయము. సర్వ సభ్య సమావేశములకు, పార్టీ వ్యవహారములకు, సాంఘిక సంబంధములకు అనుకూల కాలము. కొన్ని పనుల కొరకు నిబంధనలను అతిక్రమించ వలసి వస్తుంది. మిత్రులతో వివాదాస్పద స్థలములను సందర్శిస్తారు. గ్రహణాలు, మౌఢ్యమి వల్ల ఆటంకాలు వస్తాయి.

**2013 : సెప్టెంబరు: –** ముఖ్యమైన కార్యక్రమములను గురించి ప్రాథమిక చర్చలను, వ్రాత, కోతలను పూర్తి చేస్తారు. అధికారికముగా, సంపూర్ణముగా ప్రారంభించి, విజయపథములో నడిపించు యత్నములు కొద్దిసమయము వరకు వేచి ఉంటాయి. ఉద్యోగములో అనుకూల వాతావరణము ఏర్పడుతుంది. సహోద్యోగులు, ఇతర సిబ్బందికి మీ మనస్తత్వము అర్థము గాక ప్రస్తుతము మిమ్ములను అంటి పెట్టుకునే ఉంటారు. " గ్రూప్ రాజకీయములకు, దూరముగా ఉండుట మేల " ని గ్రహిస్తారు. కొన్ని అవినీతి కాండలకు సంబంధించిన విషయముల సెగ మిమ్ములను ఇబ్బంది పెడుతుంది. "వాస్తవములను వెలికితీయ వలసిన బాధ్యత" అనే ' ముండ్ల కిరీటము' మీ మీద పడుతుంది. ఎవరు మంచి వారో నిర్ణయించి, మీరు తెలియ జేసిన విషయములను అనుసరించి.. కొన్ని శుభ కార్యములు, జీవితములు ఆధారపడి ఉంటాయి. సన్నిహితులైన వారి మాటలను లెక్కజేయకుండా.. ధర్మ బద్ధముగా మీ బాధ్యతలను నిర్వహిస్తారు. "తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ" అను దానిని ఇక్కడ వర్తింప చేయరు. ఏ ఆధారమునూ లేని వారికి ఓ ఆధారమును కల్పించే యత్నములను గోప్యముగా చేస్తారు. మీ వ్యక్తిగత ఆర్థిక స్థితి – పురోగతిలోనే ఉన్నా ఫలితములు చేతికి అందే అవకాశము లేదు. విధిలేని పరిస్థితిలో... కొన్ని ఇష్టమైన కార్యములను కూడా వాయిదా వేస్తారు. అనుకూలమైన పత్రములు, కొత్త ఆశలకు, ఆలోచనలకు దారి తీస్తాయి. గ్రహ గతి– అతి ముఖ్యమైన ప్రయాణమును సూచిస్తున్నది.

www.mulugu.com

**2013 : అక్టోబరు :–** భూమి సంబంధిత వ్యవహారములు మీకు అనుకూలముగా మారుట వలన సాటి వారికి అసూయ పెరుగుతుంది. ముఖ్యముగా స్వజనుల వలన ఊహించని అధర్మ నిర్ణయములను వినవలసి వస్తుంది. మీ వాహనము, ఇల్లు సౌఖ్యమునకు అవసరమైన సామాగ్రి మీకు అతి దగ్గరి (భార్య, కొడుకు, కూతురు మొ॥) వారి పేరు మీద ఉండుట మంచిది. "గ్రహ స్థితిని అనుసరించి స్పష్టముగా చెప్పాల"ంటే.. తెగించి " ఇంతకు మించిన నమ్మకస్తులు, దగ్గరి వారు లేర"ని నిర్ణయమును తీసుకోండి. ఎగుమతి–దిగుమతి వ్యవహారములలో లాభములు, వృత్తి పరముగా.. గుడ్‌విల్‌ను తగిన స్థాయిలో పెంచగల లేదా పెంచగలిగిన అనుచర వర్గము లోపించ వచ్చును. నమ్మకముగా పని చేసే వారిని చెడగొట్టే వ్యక్తులు మరో సమస్య! ఎప్పుడో చేసిన నిర్ణయముల తాలూకు ఫలితములు ఇప్పుడు మీకు రాబోతున్న అనుకూల కాలము! మీ లాభములు కలుసుబాటు చాలా మందికి కంటకముగా మారతాయి. ఈ సందర్భముగా మాట తప్పే మనుషులు వాస్తవమును జీర్ణించుకోలేని వ్యక్తులు ఇవ్వవలసిన స్వల్ప మొత్తము కొరకు పదేపదే గుర్తు చేయు లోభులు మీకు ఇవ్వవలసిన వాటికి తేదీలేని వాయిదాలను వేయు ప్రబుద్ధులు తారస పడుట సంభవము. కొన్ని పత్రములు చేతికి అందవలసి ఉండుట మధ్యవర్తిత్వముము వహించిన భారము.. సిద్ద గంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పూజ చేయడం వలన మేలుజరుగుతుంది.

**2013 : నవంబరు :–** ఆర్థిక వ్యవహారములు లాభిస్తాయి. ఋణ సంబంధమైన చికాకులు పోతాయి. కోర్టు వ్యవహారములు మూడు వంతులు మీకే అనుకూలము. స్త్రీల వలన కొన్ని ప్రయోజనములు లభిస్తాయి. బంధువులకు సంబంధించిన కొన్ని వ్యవహారములను వర్యవేక్షించ వలసి వస్తుంది. నిందారోపణలకు సిద్ధపడి కొన్ని బాధ్యతలను స్వీకరిస్తారు. గృహములోని ఖర్చులను తగ్గించుటకు చేసే యత్నములు బెడిసి కొట్టవచ్చును. కుటుంబము నందు ముఖ్య అనుబంధము కలిగిన వారి ఆరోగ్యము కుదుట పడుతుంది.సోదర, సోదరీ వర్గీయుల నుండి, సన్నిహితుల నుండి, వినూత్న రీతిలో రాజీ యత్నములు వస్తాయి. కొన్నిప్రయోజనములను అందరితో కలిసి పంచు కొనుటకు సిద్ధ పడతారు. సంతానము మీ అభిప్రాయములతో ఏకీభవించక పోవచ్చు. కుటుంబ, బంధు సంబంధిత, స్నేహిత వర్గముల వారికి సంబంధించిన విషయములలో సర్దుకు పోక తప్పని స్థితి ఏర్పడుతుంది. ఓర్పు వహిస్తారు. ఎదుటి వారిలో మంచి మార్పు కొరకు ఎదురు చూచుట జరుగుతుంది. అధిక సమయము పూజా కార్యక్రమములనుచేయగలుగుతారు. " మార్పులు చేయాలి" అన్ని ఆలోచనలు మీకు రావు. పరిస్థితులే అనుకూల మార్పులను తెస్తాయి.

**2013 : డిశంబరు :–** నిర్మాణాత్మకమైన నిర్ణయములను అమలు చేయుటకు తగిన వ్యక్తులు కలుస్తారు. ఆర్థిక ప్రణాళికలు, నూతనమైన రూపు రేఖలను దిద్దుకుంటాయి. రావలసిన బకాయిలకు గట్టి హామీ లభిస్తుంది. ఋణముల కొరకు చేయు యత్నములు ఫలిస్తాయి. ఓ చోట వడ్డీరాని స్థితిలో వేరొక చోట వడ్డీలను చెల్లిస్తూ... ధనమును తెచ్చుకొనుట మానసిక అసంతృప్తి, అసహనమునకు కారణము అవుతుంది. మీ ఏకాగ్రతకు భంగము జరుగు విధముగా చిన్న సమస్యల నుండి పెద్ద సమస్యల వరకు అన్నింటినీ స్వయముగా పర్యవేక్షించుట అధిక కోపమునకు కారణము అవుతుంది. మనసులోని బాధను బయటకు వెల్లడి చేయటమే కొన్ని సందర్భములలో మంచిది కాగలదు. లౌకిక ప్రయోజనముల కన్నా ఆరోగ్యము ముఖ్యము! బరువైన కొన్ని బాధ్యతలను తీసుకుంటారు. కీర్తిని గడిస్తారు. ఆత్మ సంతృప్తి మిగులుతుంది. కొన్ని అభ్యంతరకరమైన కార్యక్రమములను మీకు పట్టనట్లుగా చూస్తూ ఉండవలసి రావచ్చును? అసలు వారు అంధులై, దొంగలకు పెత్తనమును అప్పగిస్తే..ఫలితములు ఎలా ఉంటాయి? మీరు నిశ్చింతగా గిరి గీచుకుని మీమీద ఎంతో కొంత నెపము లేకుండా అన్ని జాగ్రత్తలను తీసికోండి. వాస్తవములు తెలిసిన రోజున మీ నిజాయితీ, శ్రమ గుర్తింపుకు వస్తాయి. దూర ప్రాంతముల నుండి అనుకూల సమాచారము అందుతుంది. కొన్ని సంఘటనలు, మీ మనసుకు తీరని బాధను కలిగించే సూచనలు ఉన్నాయి. ఉద్యోగములో స్థానము పదిలముగా ఉంటుంది.

www.mulugu.com